31-05-2025
శనివారం
మల్కాజిగిరి
jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 243 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



# పటాన్‌చెరులో తప్పిన పెను ప్రమాదం..

**జయభేరి, హైదరాబాద్ :**

పటాన్‌చెరు పారిశ్రామిక వాడలోని పాటి గ్రామంలో అను ఫర్నీచర్ గోదాంలో అగ్ని ప్రమాదం ఏర్పడింది. ఈ ప్రమాదం కూడా శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటల ప్రాతంలోనే జరిగింది. ఈ సమాచారాన్ని హైడ్రా కంట్రోల్ రూం నుంచి సమాచారం అందుకున్న స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సతీష్‌రావు హుటాహుటిన 3 హైడ్రా బృందాలతో అక్కడకు చేరుకుని మంటల వ్యాప్తిని నిలువరించారు. ఫర్నీచర్ తయారీ కేంద్రంలో ఐరన్ ఫ్రేమ్‌కు వెల్డింగ్ చేస్తుండగా.. నిప్పురవ్వలు ఫోమ్ మెటీరియల్‌పై పడి మంటలు అంటుకున్నాయి. పక్కనే ఉన్న గోదాముకు కూడా వ్యాపించడంతో ఫర్నీచర్ మొత్తం మంటల్లో ఆహుతయ్యింది. భారీయెత్తున ఎగిసి పడిన మంటలను అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బందితో పాటు హైడ్రా డీఆర్ ఎఫ్ బృందాలు చాలా కష్టపడాల్సి వచ్చింది. జీ ప్లస్ 3గా ఉన్న ఈగోదాము భవనం చుట్టూ ప్రహరీ ఉండడంతో మంటలు వేరే భవనాలకు అంటుకునే ప్రమాదం కొంతవరకు తప్పింది. కూకట్‌పల్లి, మాధాపూర్ నుంచి ఫైర్ ఇంజిన్లు వచ్చి మంటలనార్పడంలో తోడ్పడ్డాయి. మాధాపూర్ బ్రాండో స్కై లిఫ్ట్ ద్వారా మంటలను సిబ్బంది అదుపులోకి తెచ్చారు. గంటన్నరలో మంటలను అదుపులోకి తెచ్చి ఆర్పినట్టు రీజనల్ ఫైర్ ఆఫీసర్ జయప్రకాష్, ఎస్ ఎఫ్ వో సతీష్‌రావు చెప్పారు.



2 లో

# మరికాసేపట్లో మిస్ వరల్డ్ ఫైనల్స్

**జయభేరి, హైదరాబాద్, మే 30 :**

72వ మిస్ వరల్డ్ గ్రాండ్ ఫైనల్ కార్యక్రమంలో హైదరాబాద్‌లో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరగనుంది. మే 31న సాయంత్రం 6. 30 గంటలకు విజేతను ప్రకటిస్తారు. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల నుంచి సుందరీమణులు తరలివచ్చారు. తెలంగాణలో జరుగుతున్న మిస్ వర్డల్ పోటీలు తుది దశకు చేరాయి. శనివారం తుది విజేతను ప్రకటిస్తారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నిర్వహించనున్నారు. సాయంత్రం 6. 30 గంటలకు కార్యక్రమం షురూ అవుతుంది.ప్రపంచ అందాల పోటీల్లో భాగంగా... సుమారు 20 రోజుల పాటు పలు కార్యక్రమాలు జరిగాయి. సుందరీమణులు పలు కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. అంతేకాకుండా తెలంగాణలో ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలను సందర్శించారు.



# డిజిటల్ కరెన్సీ లావాదేవీలు రూ.1,016 కోట్లుగా నమోదు

- క్రితం ఏడాది రూ.234 కోట్లు
- ప్రస్తుతం రిజర్వుబ్యాంక్ వద్ద 879.58 మెట్రిక్ టన్నుల విలువైన గోల్డ్ నిల్వలు
- 2024-25లో తగ్గిన ఫ్రాడ్.. నష్టాలు మూడింతలు
- బ్యాంకింగ్ మోసాలు 36 వేల కోట్లు..
- బెడిసికొడుతున్న రిజర్వు బ్యాంక్ ప్రయత్నాలు
- రిజర్వుబ్యాంక్ వార్షిక నివేదికలో వెల్లడి

**జయభేరి, ముంబై, మే 30 :**

బ్యాంకింగ్‌లో మోసాలను నియంత్రించడానికి రిజర్వు బ్యాంక్ చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. రుణ ఖాతాలు, డిజిటల్ చెల్లింపులకు సంబంధించి సంఖ్య పరంగా తగ్గినప్పటికి విలువ పరంగా చూస్తే మాత్రం మూడింతలు పెరిగాయి. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రిజర్వు బ్యాంక్ విడుదల చేసిన తన వార్షిక నివేదికలో ఈ విషయాన్ని స్పష్టంచేసింది.202425 ఆర్థిక సంవత్సరంలో రూ.36,014 కోట్ల విలువైన మోసాలు జరిగాయని తెలిపింది. అంతక్రితం ఏడాది రూ.12,230 కోట్ల మోసాలు జరిగాయి. సంఖ్యపరంగా చూస్తే మాత్రం 202324లో 36,060 మోసాలు జరగగా, ఆ తర్వాతి ఏడాదికిగాను 23,953కి తగ్గాయి.

...మిగతాది 2 లో

# కోనసీమలో చంద్రబాబు పర్యటన



**జయభేరి, కాకినాడ, మే 30:**

ఈనెల 31న అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కోనసీమ ప్రాంతానికి ఇది రెండోసారి వస్తున్నారు. ఈసారి ముమ్మిడివరం నియోజకవర్గంలోని చెయ్యేరు గ్రామంలో జరగనున్న బంగారు కుటుంబం (పీ4) కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్‌కుమార్ సారథ్యంలో అధికారులు శరవేగంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 31వ తేదీ శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు వారు ముమ్మిడివరం కాట్రేనికోన మండలాలలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, ఎస్పీ బి.కృష్ణారావు తదితర అధికారులు ముందస్తు ఏర్పాట్లపై పలు శాఖల అధికారులతో ఆప్రాంతాన్ని పరిశీలించి పటిష్టమైన ఏర్పాట్లు చేసేదిశగా

...మిగతాది 2 లో



2 లో

# వరల్డ్ రికార్డ్ టైమింగ్‌తో స్వర్ణం సాధించిన జ్యోతి యర్రాజి

**జయభేరి, ముంబై, మే 30 :**

ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ లో భారత్ అదరగొడుతోంది. గురువారం ఒక్కరోజే భారత అథ్లెట్లు మూడు స్వర్ణాలు సాధించగా, మొత్తం ఆరు పతకాలు వచ్చాయి. తెలుగమ్మాయి జ్యోతి యర్రాజి వరుసగా రెండో స్వర్ణం సాధించింది. అవినాశ్ సాబ్లే, జ్యోతి యర్రాజి, కుంజా రజితతో కూడిన భారత మహిళల రిలే జట్టు స్వర్ణం కైవసం చేసుకుంది. లాంగ్ జంప్ లో అన్సీ సోజన్ రజతం నెగ్గగా, శైలిసింగ్ కాంస్య పతకం సాధించింది. భారత పురుషుల రిలే టీమ్ రజతం నెగ్గింది.విశాఖకి చెందిన భారత క్రీడాకారిణి జ్యోతి యర్రాజీ ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ లో సత్తా చాటుతూ వరుసగా రెండో స్వర్ణం సాధించింది.



# పార్టీ పెట్టను.. బీజేపీతో కలవం

**జయభేరి, అదిలాబాద్, మే 30 :**

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తాను పూర్తిగా నిర్దోషినని, న్యాయస్థానం కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీని కాపాడుకోవడమే తన ప్రధాన లక్ష్యమని, పార్టీని బీజేపీలో విలీనం చేయడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని ఆమె స్పష్టం చేశారు. నేడు మంచిర్యాలలో పలు ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన కవితకు తెలంగాణ జాగృతి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ మద్యం కేసుకు సంబంధించి తనపై వచ్చిన ఆరోపణల్లో నిజం లేదని

...మిగతాది 2 లో



# పాకిస్తాన్ నోట శాంతి మంత్రం

2 లో

▸▸ మొదటిపేజీ తరువాయి

## మరికాసేపట్లో మిస్ వరల్డ్ ఫైనల్స్

తెలంగాణ జరూర్ ఆనా నినాదాన్ని ప్రపంచవ్యాప్తం చేశారని అధికారులు ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

**మిస్ వరల్డ్ ఫైనల్ ఈవెంట్ - ముఖ్య వివరాలు:**
మిస్ వరల్డ్ 2016 స్టెఫానీ డెల్ వాలె, భారతీయ ప్రెజెంటర్ సచిన్ కుంభర్ హోస్ట్‌లుగా వ్యవహరిస్తారు. బాలీవుడ్ తారలు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ ఫైనల్స్ లో స్టేజ్ పైన లైవ్ ప్రదర్శనలు ఇవ్వనున్నారు. ప్రముఖ మానవతావాది, నటుడు సోనూ సూద్‌కు మిస్ వరల్డ్ హ్యూమానిటేరియన్ అవార్డు ప్రధానం చేయనున్నారు. అంతేకాదు ఫైనల్స్ కు న్యాయ నిర్ణేతగా కూడా వ్యవహరిస్తారు. ఇతర జ్యూరీలుగా సుధా రెడ్డి, డాక్టర్ కారినా టర్రెల్ (మిస్ ఇంగ్లాండ్ 2014), మిస్ వరల్డ్ సీఈఓ జూలియా మోర్లీ ఉన్నారు. మిస్ వరల్డ్ 2017, బాలీవుడ్ నటి మనుషి చిల్లర్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా కనిపించనున్నారు. ఈ గ్రాండ్ ఫినాలే కార్యక్రమం భారతదేశంలో సోనీ లివ్‌లో లైవ్ స్ట్రీమ్ అవుతుంది, కొన్ని దేశాలలో జాతీయ టెలివిజన్‌లో ప్రసారం అవుతుంది. ప్రపంచవ్యాప్తంగా www.watchmissworld.com ద్వారా హై డెఫినిషన్‌లో అందుబాటులో ఉంటుంది.
ఎంపిక విధానం ఇలా ఉంటుంది. 108 మంది పోటీదారుల నుంచి 10 మంది సెమీ ఫైనలిస్టులు, మొత్తం 40 మంది క్వార్టర్ ఫైనల్స్ కు చేరుతారు. కొందరు పోటీదారులు ఫాస్ట్‌ట్రాక్ ఛాలెంజ్‌ల ద్వారా ఇప్పటికే క్వార్టర్ ఫైనల్స్ కు చేరుకున్నారు. మిగిలిన సెమీఫైనలిస్టులు వ్యక్తిగత ఇంటర్వ్యూల తర్వాత జడ్జ్ ల ప్యానెల్ ద్వారా ఎంపిక చేయబడతారు, మరియు ఫైనల్ షో సమయంలో వెల్లడిస్తారు. ఖండాల వారీగా టాపర్స్ ను ఎంపిక చేసి... ఆపై ఒకరిని కొత్త మిస్ వరల్డ్ గా ప్రకటిస్తారు. ప్రస్తుత మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా (71వ మిస్ వరల్డ్) కొత్త మిస్ వరల్డ్ విజేతకు కిరీటం అందజేస్తారు. మిస్ వరల్డ్ ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత ప్రభావవంతమైన ఫెస్టివల్‌గా ప్రతీయేటా నిలుస్తోంది. కేవలం అందానికి మాత్రమే ప్రాముఖ్యత కాకుండా...తెలివితేటలు, సామాజిక న్యాయం, సాంస్కృతిక మార్పిడి, నాయకత్వ లక్షణాల ద్వారా మహిళలను సాధికారతను చేస్తుందని నిర్వహకులు తెలిపారు.

## వరల్డ్ రికార్డ్ టైమింగ్‌తో స్వర్ణం

100 మీటర్ల హర్డిల్స్ లో జ్యోతి యర్రాజీ బంగారం ఒడిసిపట్టింది. కేవలం 12.96 సెకన్లలో ముగించి రికార్డ్ టైమింగ్ తో స్వర్ణం కొల్లగొట్టింది. 2022లో చైనాకు చెందిన సున్ యువీ, 1998లో కజకిస్తాన్‌కు చెందిన ఓల్గా షిషిజినాల పేరిట ఉన్న 13.04 సెకన్ల ఛాంపియన్‌షిప్ రికార్డును జ్యోతి యర్రాజీ బద్దలుకొట్టింది. కాగా, 2023లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ లో జ్యోతి యర్రాజి స్వర్ణం సాధించింది. 100 మీటర్ల హర్డిల్స్ ను కేవలం 13.09 సెకన్లలో పూర్తి చేసింది. ఈ విభాగంలో 2 లేక అంతకంటే ఎక్కువసార్లు స్వర్ణం సాధించిన అయిదో మహిళా అథ్లెట్‌గా నిలిచింది. పథకం గురించి, స్వర్ణం గురించి ఆలోచిస్తే కంగారు మొదలువుతుంది. అందుకే బెస్ట్ టైమింగ్ తో లక్ష్యాన్ని పూర్తిచేయడంపై ఫోకస్ చేయడంతో ఇది సాధ్యమైందని స్వర్ణం నెగ్గిన తరువాత జ్యోతి అన్నారు. స్టీపుల్ చేజ్‌లో భారత్ స్వర్ణం సాధించింది. అవినాశ్ సాబ్లే 3000 మీటర్ల స్టీపుల్ చేజ్‌ను 8 నిమిషాల 20.92 సెకన్లలో పూర్తి చేసి బంగారం సాధించాడు. గత 36 ఏళ్లలో భారత్‌కు స్టీపుల్ చేజ్ లో స్వర్ణం రావడం ఇది తొలిసారి. మహిళల 4X400 మీటర్ల రిలేలో రజితతో కూడిన టీం స్వర్ణం సాధించింది. కుంజా రజిత, రూపల్, శుభ, జిస్నాలతో కూడిన భారత జట్టు 3 నిమిషాల 34.18 సెకన్లలో రిలే పూర్తి చేసి పసిడి కొల్లగొట్టింది. భారత పురుషుల జట్టు 4X400 మీటర్ల పరుగులో ధరంవీర్, మను, జయ్, విశాల్ 3 నిమిసాల 3.67 సెకన్లలో పూర్తిచేసి రజతం సాధించారు. 3 నిమిసాల 3.52 సెకన్లతో ఖతార్ స్వర్ణం నెగ్గింది. లాంగ్ జంప్ లో శైలి సింగ్, అన్సీ సోజన్ సత్తా చాటారు. లాంగ్ జంప్ విభాగంలో అన్సీ సోజన్ 6.33 మీటర్లు దూకి రెండో స్థానంలో, శైలి సింగ్ 6.30 మీటర్లతో మూడో స్థానంలో నిలిచారు. ముంబై లోని రిలయన్స్ సంస్థ, జాతీయ ఒలంపిక్ సభ్యురాలు నీతా అంబానీ పర్యవేక్షణ లో నిర్వహిస్తున్న అథ్లెటిక్ సెంటర్ లో జ్యోతి యర్రాజి ఉంటోంది. ఆమె అక్కడే శిక్షణ పొందుతోంది. ఒలంపిక్ లో కూడా పాల్గొన్నపుడు అక్కడే ప్రత్యేక శిక్షణ ఇప్పించారని తెలిసిందే. ఆసియా ఛాంపియన్ షిప్ అనంతరం ముంబై వెళ్లి , తరువాత కేంద్ర క్రీడా శాఖ మంత్రి, ప్రధాని మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ములనులను కలవనుంది. ఆ తరవాత ఆమె విశాఖకు వస్తారు.

## కోనసీమలో చంద్రబాబు పర్యటన

చర్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 31న ముఖ్యమంత్రివర్యులు చెయ్యేరు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక వద్ద మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రూ 9. 88 లక్షలతో చేపట్టిన చెరువు పూడికతీత పనులు పరిశీలించి స్థానికంగా పింఛన్ లబ్ధిదారులకు ఒక రోజు ముందుగానే పింఛన్ పంపిణీ చేస్తారని తెలిపారు.ప్రజా వేదిక వద్ద ప్రభుత్వ, దాతలు, ప్రజల భాగస్వామ్యంతో రూపొందించిన (పి4) పథకం బంగారు కుటుంబం లబ్ధిదారులు, మార్గదర్శకులను ముఖ్యమంత్రి వర్యులు ఆప్యాయంగా మర్యాదపూర్వకంగా పలకరించి ముచ్చటిస్తూ కోనసీమ జిల్లాలో (పి4) పథకాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. తొలుత ముఖ్యమంత్రి స్థానిక ప్రజా ప్రతినిధులను మర్యాద పూర్వకంగా కలుసుకుంటారని తదుపరి చెరువు పూడికతీత పనులు పరిశీలించి స్థానికంగానే పింఛన్లు లబ్ధిదారులకు ఒకరోజు ముందుగానే పంపిణీ చేస్తారు. తదుపరి ప్రజావేదిక చేరుకుని పి4 పథకాన్ని ప్రారంభించి సభలో ప్రసంగిస్తారన్నారు.వేదిక వద్దే పార్టీ ప్రతినిధులతో సమావేశం అవుతారన్నారు. ముఖ్యమంత్రి వర్యుల పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు చురుగ్గా సాగు తున్నాయని, సీఎంఓ కార్యాలయ ప్రతినిధులు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లారని వీరి పర్యటన అనంతరం పర్యటనకు సంబంధించి మినిట్ టూ మినిట్ ప్రోగ్రాం ఫైనలైజ్ అవుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి డిఆర్ఓ రాజకుమారి డ్వామా పథక సంచాలకులు ఎస్ మధుసూదన్ ఆర్డీవోలు పి శ్రీకర్ కే మాధవి డిఎల్డివో రాజేశ్వరరావు సీఎమ్ఓ కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంబేద్కర్ కోనసీమ జిల్లాకు ఇది రెండోసారి.. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన గ్రామసభల కార్యక్రమంలో భాగంగా కొత్తపేట నియోజకవర్గంలో వానపల్లి గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. తాజాగా ప్రభుత్వం, దాతలు, ప్రజల భాగస్వామ్యంతో రూపకల్పన చేసిన పీ4 పథక బంగారు కుటుంబం కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు..

## పార్టీ పెట్టను.. బీజేపీతో కలవం

కవిత పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయాలనే ఆలోచనను ఆమె తీవ్రంగా ఖండించారు. ఒకవేళ బీజేపీతో బీఆర్ఎస్ కలిస్తే, అది మద్యం కేసులో నేరాన్ని అంగీకరించినట్లే అవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. తనకు కొత్త రాజకీయ పార్టీ పెట్టే ఆలోచన ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. పార్టీ తనను బహిష్కరిస్తుందని తాను అనుకోవడం లేదని కూడా ఆమె పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బీసీ సంఘాలతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కవిత వెల్లడించారు. ఈ సమావేశం ద్వారా బీసీల సమస్యలు, వారి అభ్యున్నతికి సంబంధించిన అంశాలపై చర్చిస్తామని ఆమె తెలిపారు.
తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్‌కు రాసిన లేఖ బయటకు రావడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోసారి తీవ్రంగా స్పందించారు. ఈరోజు మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్ చాట్ లో ఆమె పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తాను రాసిన లేఖ ఎలా బహిర్గతమైందో, దీని వెనుక ఎవరి ప్రమేయం ఉందో తేల్చాలని ఆమె డిమాండ్ చేశారు. లేఖ రాయడానికి ముందే కేసీఆర్‌ను కలిసే అవకాశం వచ్చినా, కొన్ని కారణాల వల్ల కలవలేకపోయానని కవిత తెలిపారు. "నాకంటూ ప్రత్యేక జెండా గానీ, అజెండా గానీ లేవు. బీఆర్ఎస్ నా పార్టీ, కేసీఆరే నా నాయకుడు" అని కవిత మరోసారి తేల్చిచెప్పారు. పార్టీని కాపాడుకోవడమే తన ప్రధాన లక్ష్యమని ఆమె అన్నారు. పార్టీలో కేసీఆర్ నాయకత్వాన్ని తప్ప మరెవరి నాయకత్వాన్ని తాను అంగీకరించే ప్రసక్తి లేదని కుండబద్దలు కొట్టారు.బీజేపీతో పొత్తుల అంశంపైనా కవిత ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ పార్టీ బీజేపీ వైపు చూడకూడదని... బీజేపీతో పొత్తు పెట్టుకుని బాగుపడిన పార్టీలు చరిత్రలో లేవు అని ఆమె వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తామంటే అస్సలు ఒప్పుకునేది లేదని ఆమె స్పష్టం చేశారు. పార్టీలో నెలకొన్న సమస్యలు, పుట్టుకొస్తున్న కోవర్టుల గురించే తాను అధినేతకు లేఖ రాశానని, ఇందులో తప్పేముందని ప్రశ్నించారు. ఎన్నో ఆవేదనలు భరించలేకే ఈ లేఖ రాయాల్సి వచ్చిందని తెలిపారు. "నా మీద దృష్టి తగ్గించి, ముందు లేఖను లీక్ చేసిన వారిని పట్టుకోండి" అని పార్టీ అధిష్ఠానానికి ఆమె హితవు పలికారు.

# పాకిస్తాన్ నోట శాంతి మంత్రం

దెబ్బకు పాకిస్తాన్ దిగొస్తోంది. భారత్ చేస్తున్న ఒత్తిళ్లకు పాకిస్తాన్ తలలో జేజమ్మ దిగొచ్చింది. జమ్ము కశ్మీర్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడితో భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించారు. దీనికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది.



9 ఉగ్రస్థావరాలు ధ్వంసం చేసింది. తర్వాత పాకిస్తాన్ ప్రతిదాడులకు దిగడంతో భారత్ వాటిని తిప్పికొట్టడంతోపాటు పాకిస్తాన్‌లోని 11 ఎయిర్ బేస్‌లను ధ్వంసం చేసింది. దీంతో ఆందోళనతో సీజ్‌ఫైర్‌కు వచ్చింది. తాజాగా శాంతి మంత్రి జపిస్తోంది.భారతదేశం దౌత్యపరంగా, సైనికపరంగా చేపట్టిన ఉగ్రవాద వ్యతిరేక చర్యల నేపథ్యంలో, పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించారు. ఇరాన్‌లో జరిగిన ఒక కీలక సమావేశంలో, కశ్మీర్‌తోసహా దీర్ఘకాలంగా కొనసాగుతున్న వివాదాస్పద అంశాలపై భారత్‌తో చర్చలకు సిద్ధమని ఆయన వెల్లడించారు. ఈ ప్రకటన పాకిస్తాన్ దౌత్య ఒత్తిడిని ఎదుర్కొంటున్నసమయంలో వెలువడటం గమనార్హం. భారత్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అంతర్జాతీయ వేదికలపై గట్టిగా పోరాడుతూ, పాకిస్తాన్‌పై ఒత్తిడి పెంచిన నేపథ్యంలో ఈ ప్రకటన ఒక కీలక మలుపుగా పరిగణించబడుతోంది. భారతదేశం పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని 'ఆపరేషన్ సింధూర్' ద్వారా సైనిక చర్యలు చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసిన భారత సైన్యం, పాకిస్తాన్‌పై దౌత్యపరమైన ఒత్తిడిని కూడా తీవ్రతరం చేసింది. పాకిస్తాన్ రాయబారులను వెనక్కి పంపడం, ఉగ్రవాదానికి పాక్ మద్దతును అంతర్జాతీయంగా బహిర్గతం చేయడం వంటి చర్యల ద్వారా భారత్ తన వైఖరిని స్పష్టం చేసింది. 33 దేశాలలో భారత ఎంపీల బృందాలు పర్యటిస్తూ, పాక్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అంతర్జాతీయ సమాజం నుంచి మద్దతు కూడగట్టాయి. అగ్రరాజ్యాలతో సహా పలు దేశాలు భారత్ వైపు నిలిచాయి, ఇంకా అంతర్జాతీయ ఆర్థిక సంస్థ (ఐఎంఎఫ్) పాకిస్తాన్‌కు నిధులు అందించవద్దని భారత్ విజ్ఞప్తి చేసింది.టెహ్రాన్‌లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీతో పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ జరిపిన చర్చల సందర్భంగా ఈ శాంతి ప్రతిపాదన వెలువడింది.
ఈ సమావేశంలో పాకిస్తాన్ సైన్యాధ్యక్షుడు జనరల్ అసీమ్ మునీర్ కూడా పాల్గొన్నారు. భారత్-పాకిస్తాన్ ఉద్రిక్తతలు, గాజా సంక్షోభం వంటి అంశాలపై చర్చలు జరిగినట్లు పాకిస్తాన్ పత్రిక 'ది డాన్' పేర్కొంది. షరీఫ్ తన ప్రకటనలో, కశ్మీర్, ఉగ్రవాదం, నీటి పంపకం, వాణిజ్యం వంటి అన్ని వివాదాస్పద అంశాలపై సామరస్యపూర్వక చర్చలకు సిద్ధమని, పాకిస్తాన్ శాంతి కోసం చిత్తశుద్ధిని నిరూపించుకునేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఇరాన్ ఈ ప్రతిపాదనను స్వాగతించి, భారత్-పాక్ మధ్య వివాదాలు త్వరలో పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేసింది.ముఖ్యంగా సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. ఇక అప్పటి నుంచి పాకిస్థాన్‌కు నీళ్లు వెళ్లకుండా చేస్తోంది. అయితే ఈ ఒప్పందం రద్దు తర్వాత పాకిస్థాన్ మంత్రులంతా భారత్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యంగా పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. భారత్ నీళ్లను ఆపేస్తే తామేమీ ఊరుకోమని, యుద్ధం చేస్తామని హెచ్చరించారు. అలాగే ఈ నదిపై నిర్మాణాన్ని అయినా బాంబులు పెట్టి పేల్చేస్తామని అన్నారు. పీపీపీ ఛైర్మన్ బిలావల్ భుట్టో ఏమన్నారంటే.. సింధు నదిలో పాకిస్థాన్ నీళ్లైనా పారాలి లేదా భారతీయుల రక్తమైనా పారాలంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇలా ఒక్కొక్కరూ ఒక్కో విధంగా భారత్‌ను భయపెట్టే ప్రయత్నం చేశారు.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ శాంతి చర్చల ప్రతిపాదనపై స్పందిస్తూ, చర్చలు జరిగినా అవి పరిమిత అంశాలకే పరిమితమవుతాయని స్పష్టం చేశారు. పాకిస్తాన్ ఆధీనంలోని కశ్మీర్ (పీవోకే), ఉగ్రవాదంపై దృష్టిసారించే అంశాలపై మాత్రమే చర్చలు సాధ్యమని ఆయన పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన నేపథ్యంలో, భారత్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా గట్టి వైఖరిని కొనసాగిస్తోంది. ఈ దాడి భారత్-పాక్ సంబంధాలలో మరో సంక్షోభాన్ని సష్టించింది, దీని ఫలితంగా భారత్ తన దౌత్య ఒత్తిడిని మరింత ఉధృతం చేసింది. ఉద్రికత్త పరిస్థితుల గురించి పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. తదుపరి స్థాయికి కూడా మేం సిద్ధంగా ఉన్నామని అన్నారు. "ప్రపంచం మధ్యవర్తిత్వం వహిస్తే, మేం దానికి కూడా సిద్ధంగా ఉన్నాం, కానీ మేం మా రక్షణను తగ్గించం అని అన్నారు. అయితే రెండు అణ్వాయుధ శక్తుల మధ్య యుద్ధం మొత్తం ప్రపంచానికి ఆందోళన కలిగించే విషయం. కాగా, భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి అమెరికా తన ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. ఇదే విషయమై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇప్పటికే పాకిస్తాన్ ఉప ప్రధాన మంత్రి, ఆర్మీ చీఫ్ తో మాట్లాడారు. మరి చూడాలి అమెరికా విదేశాంగ మంత్రితో చర్చలు జరిపిన తర్వాత పాకిస్తాన్ ఉప ప్రధాని చేసిన వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం స్పందిస్తుందో లేదో.భారత్-పాకిస్తాన్ మధ్య శాంతి చర్చలు చరిత్రలో అనేకసార్లు ప్రయత్నించబడ్డాయి, అయితే ఉగ్రవాదం, కశ్మీర్ వివాదం వంటి అంశాలు ఎల్లప్పుడూ అడ్డంకిగా నిలిచాయి. 1999లో లాహోర్ ఒప్పందం, 2001లో ఆగ్రా శిఖరాగ్రం వంటి ప్రయత్నాలు విఫలమైన నేపథ్యంలో, పాకిస్తాన్ తాజా శాంతి ప్రతిపాదనను భారత్ అనుమానంతోనే చూస్తోంది. అయితే, అంతర్జాతీయ ఒత్తిడి, ఇరాన్ వంటి దేశాల మధ్యవర్తిత్వం ఈ చర్చలకు కొత్త ఊపును తెచ్చే అవకాశం ఉంది.

## రూ.1,016 కోట్లుగా నమోదు

ప్రధానంగా 122 కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు గడిచిన ఆర్థిక సంవత్సరంలో వర్గీకరించడం వల్లనే విలువ భారీగా పెరిగిందని తెలిపింది.బ్యాంకింగ్ మోసాల్లో డిజిటల్ పేమెంట్లు, కార్డు, ఇంటర్నెట్ ద్వారా జరిగే మోసాలు అధికంగా ఉన్నాయని పేర్కొంది. మొత్తం మోసాల్లో 60 శాతం మోసాలు ప్రైవేట్ రంగ బ్యాంకుల్లోనే జరిగాయని తెలిపింది. మొత్తం విలువల్లో వీటి వాటా 71 శాతంగా ఉన్నది. కార్డు/ఇంటర్నెట్ ద్వారా జరిగే మోసాలు అధికంగా 13,516గా నమోదయ్యాయి. మొత్తం 23,956 మోసాల్లో వీటి వాటా 56.5 శాతంగా ఉన్నది. లక్ష రూపాయల కంటే అధికంగా నమోదైన మోసాల గురించి ఆర్బీఐ వివరించింది.

**25% పెరిగిన కరెన్సీ ప్రింటింగ్ ఖర్చులు**
కరెన్సీ ప్రింటింగ్ కోసం పెట్టే రిజర్వుబ్యాంక్ గరిష్ఠ స్థాయిలో ఖర్చు చేస్తున్నది. గతేడాదికిగాను కరెన్సీల ప్రింటింగ్ కోసం రూ.6,372.8 కోట్ల నిధులను ఖర్చు చేసింది. అంతక్రితం ఏడాది ఖర్చు చేసిన రూ.5,101.4 కోట్లతో పోలిస్తే 25 శాతం పెరిగినట్టు తన వార్షిక నివేదికలో వెల్లడించింది. నోట్లు సంఖ్య ఆరు శాతం అధికం కాగా, విలువ పరంగా చూస్తే 5.6 శాతం పెరిగాయి. కరెన్సీ ప్రింటింగ్‌లో రూ.500 నోట్ 86 శాతం వాటా కలిగివున్నది. క్రితం ఏడాదితో పోలిస్తే స్వల్పంగా తగ్గింది. అలాగే రూ.10 డినామినేషన్ బ్యాంక్ నోట్ వాటా 16.4 శాతంగా ఉన్నది. మొత్తం బ్యాంక్ నోట్ల సర్క్యూలేషన్‌లో రూ.10, రూ.20, రూ.50 మొత్తంగా 31.7 శాతం వాటా కలిగివున్నది. రెండేండ్ల క్రితం రద్దు చేసిన రూ.2 వేల నోట్లలో ఇప్పటి వరకు 98.2 శాతం నోట్లు బ్యాంకుల వద్ద జమ అయ్యాయి. ప్రస్తుతం మార్కెట్లో రూ.2, 5, 10, 20, 50, 100, 200, 500 నోట్లు చలామణిలో ఉన్నాయి.రిజర్వు బ్యాంక్ బ్యాలెన్స్ షీట్ ఏడాది ప్రాతిపదికన 8.20 శాతం ఎగబాకి రూ.76.25 లక్షల కోట్లకు చేరుకున్నది. నగదు నిల్వలు అత్యధికంగా ఉండటంతో గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను సెంట్రల్ బ్యాంక్..కేంద్ర ప్రభుత్వానికి రూ.2.69 లక్షల కోట్ల డివిడెండ్ చెల్లింపులు జరిపింది. పసిడి ఆస్తులు 52.09 శాతం అధికమవగా, దేశీయ పెట్టుబడులు 14.32 శాతం, విదేశీ ఇన్వెస్ట్‌మెంట్లు 1.70 శాతం అధికమయ్యాయి.

**పసిడి నిల్వలు హైజంప్**
రిజర్వు బ్యాంక్ వద్ద ఉన్న పసిడి నిల్వలు రికార్డు స్థాయిలో దూసుకుపోయాయి. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను సెంట్రల్ బ్యాంక్ విడుదల చేసిన వార్షిక నివేదికలో పసిడి విలువ ఏడాది ప్రాతిపదికన 57.12 శాతం ఎగబాకి రూ.4,31,624.8 కోట్లకు చేరుకున్నట్లు తెలిపింది. అదనంగా 54.13 మెట్రిక్ టన్నుల బంగారాన్ని కొనుగోలు చేయడంతోపాటు ధరలు రికార్డు స్థాయికి చేరుకోవడం వల్లనే విలువ పెరిగిందని వెల్లడించింది. మార్చి 31, 2024 నాటికి గోల్డ్ రిజర్వులు రూ.2,74,714.27 కోట్లుగా ఉన్నది. ముక్కలు చేసిన నోట్లతో కణ బోర్డులను తయారు చేస్తున్నారు.డిజిటల్ కరెన్సీ లావాదేవీలు రూ.1,016 కోట్లుగా నమోదయ్యాయి. క్రితం ఏడాది రూ.234 కోట్లుగా ఉన్నాయి.ప్రస్తుతం రిజర్వుబ్యాంక్ వద్ద 879.58 మెట్రిక్ టన్నుల విలువైన గోల్డ్ రిజర్వులు ఉన్నాయి. అంతక్రితం ఏడాది 822.10 మెట్రిక్ టన్నులు ఉన్నాయి.311.38 మెట్రిక్ టన్నుల విలువైన పసిడి ఆస్తులు కలిగివుండగా, మిగతా 568.20 మెట్రిక్ టన్నుల విలువైన పసిడి బ్యాంకింగ్ డిపార్ట్‌మెంట్ల వద్ద ఉన్నది.గడిచిన ఆర్థిక సంవత్సరంలో అదనంగా 54.13 మెట్రిక్ టన్నుల విలువైన పసిడిని కొనుగోలు చేసింది.

## ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి



- ఇంద్ర పార్క్ వద్ద పెద్ద ఎత్తున నిరుద్యోగ మహాసభ ఆద్వర్యంలో ధర్నా
- కొత్త జిల్లాలకు, ఇతర ఆఫీసులకు అదనపు పోస్టులు సృష్టించి కొత్త నోటిఫికేషన్లు వేయాలి
- రాజ్యసభఎంపి ఆర్ కృష్ణయ్య డిమాండ్

✍ జయభేరి, హైదరాబాద్, మే 30 :

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఇంద్ర పార్క్ వద్ద నిరుద్యోగ మహాసభ జేఏసి మోతిలాల్ నాయక్ ఆద్వర్యం లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. 5 సంవత్సరాల క్రితం కొత్తగా 23 జిల్లాలు ఇతర ఆఫీసులో పెద్ద ఎత్తున సృష్టించి మంజూరు చేశారు కానీ వీటికి ఇంత వరకు పోస్టులు సృష్టించే మంజూరు చేయలేదు. కేవలం పాత పోస్టులతోనే సర్దుబాటు చేశారు. దీని మూలంగా ఏ ప్రభుత్వ ఆఫీసులలో సరిపోను లేదు. ఆఫీసర్ స్థాయి పోస్టులలో ఒక్కొక్క ఆఫీసర్ కు 3,4 ఆఫీసులను ఇందార్జీలను పెట్టి సర్దుతున్నారు. కావున ప్రభుత్వ యంత్రాంగం సమర్ధవంతంగా సాగాలంటే ఇన్చార్జిలతో పూర్తిస్థాయి అదికారులను నియమించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కావున కొత్త నోటిఫికేషన్లు వేసి భర్తీ చేయాలని డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా రాజ్యసభఎంపి ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 6 సంవత్సరాల క్రితం ఏర్పడ్డ 23 జిల్లాలోని వాటిలో 40 శాఖల జిల్లా ఆఫీసులు, అలాగే పెద్ద యెత్తున తాలూకా ఆఫీసులు ఏర్పడ్డాయి. అలాగే 131 మండలాలు, 30 రెవెన్యూ డివిజినల్ ఆఫీసులు, 76 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పోరేషన్లు, 25 DSP ఆఫీసులు, 31 పోలీస్ సర్కిల్స్, 7 పోలీస్ కమిషనరేట్లు, 4,383 గ్రామపంచాయతీలు కొత్తగా ఏర్పడ్డాయి. ఇందులో గ్రూప్ 1, గ్రూప్2, గ్రూప్4 సర్వీస్ పోస్టులు పెద్ద ఎత్తున ఏర్పడ్డాయి. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు, మండలాలకు మున్సిపాలిటీలకు పోస్టులు మంజూరు చేయలేదు. వీటికి పోస్టులు వెంటనే మంజూరు చేయాలి. ఇందులో డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా లెక్కిందాలి. వాటిలో గ్రూప్1 50 శాతం, గ్రూప్2 లో 30 నుంచి 40 శాతం డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా కింద ఎన్ని పోస్టులు వస్తాయో పూర్తి స్థాయిలో లెక్కించి భర్తీ చేయాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో నిరుద్యోగ మహాసభ జేఏసి మోతిలాల్ నాయక్ ,తెలంగాణా క్రాంతి దళ్ అద్యక్షులు సంఘంరెడ్డి పృధ్విరాజ్ యాదవ్, ప్రసన్న హరికృష్ణ,తొలివెలుగు రఘు, సీనియర్ జర్నలిస్ట్ విట్టల్, మోతిలాల్ నాయక్ ,కోలా జనార్ధన్,రవి రాతోడ్ , నవీన్ పట్నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఒక గూటి పక్షులే..!

- డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి
- అవినీతిపరులకు కాంగ్రెస్ పార్టీలో చోటు లేదు
- కుటుంబ కలహాలతో గజ్వేల్ ను గాలికొదిలేసిన కేసిఆర్
- రాష్ట్రాన్ని.. దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్న సీఎం రేవంత్ రెడ్డి



**జయభేరి, ములుగు, మే 30 :**

కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి చెపుతున్నట్లుగా బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఒక గూటి పక్షులేనన్న వాస్తవం బయటపడిందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.. ఇంట గెలిచి రచ్చ గెలవాలనే నీతిని పెద్దలు ఇప్పటికి గుర్తు చేస్తుంటారని, అయితే ఇంట గెలవని కేసీఆర్ గజ్వేల్ ను ఇంకా ఏమి ఉద్ధరిస్తారని ఎద్దేవా చేశారు. కమిషన్ల కోసం అభివృద్ధి పేరిట అరచేతిలో వైకుంఠం చూపి ప్రజలను తప్పుదోవ పట్టించగా, అధికారం కోల్పోగానే ఫాంహౌజ్ కే పరిమితమైనట్లు విమర్శించారు. గజ్వేల్ ప్రజలు కేసీఆర్ ను నమ్మి మూడుసార్లు గెలిపిస్తే ఇక్కడి నేతలు, ప్రజలకు అపాయింట్మెంట్ కరువైందని తెలిపారు. సాహసోపేత పథకాలతో రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్న సీఎం రేవంత్ రెడ్డి పేరును నిత్యం జపం చేస్తున్న కేటీఆర్, హరీష్ రావులు తమ ఆస్తులను కాపాడుకునేందుకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను నమ్మించి గొంతు కోసే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు.

అయితే కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి బయటపడుతుండడాన్ని ప్రజలు గ్రహించి వారిని ఛీ కొడుతున్నట్లు ఎద్దేవా చేశారు. కాగా కాంగ్రెస్ పార్టీలో అవినీతిపరులకు చోటు లేదని పేర్కొంటూ కెసిఆర్ కుటుంబ అక్రమాలు బయటపడుతుండడాన్ని గుర్తించి వారు సరికొత్త డ్రామాకు తెరలేపినట్లు చెప్పారు. నిర్వాసితులు, ముంపు బాధితుల సొమ్మును కాజేసిన కెసిఆర్ కుటుంబానికి ఉసురు తగిలిందని అన్నారు. కాగా గజ్వేల్ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉండగా, అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుండగా, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మతీన్, పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, లీగల్ సెల్ నేత సాజిద్ బేగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, యాదగిరి, డాక్టర్ వహీద్, నాయకులు సుఖేందర్ రెడ్డి, సమీర్, అజహర్, ఆజ్గర్, గుంటుకు శ్రీనివాస్, శేఖర్, జహీర్, రేగొండ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, దప్పు గణేష్, బాలు, అరుణ్, రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మి విజయ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం

- డాక్టర్ రమావత్ శంకర్ నాయక్- డాక్టర్ విజయ

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణ,పరిసర ప్రాంత ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడకుండా పట్టణంలోని అధునాతన టెక్నాలజీ తో ప్రారంభమైన లక్ష్మి విజయ స్పెషాలిటీ హాస్పిటల్ యొక్క వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రమావత్ శంకర్ నాయక్ డాక్టర్ విజయ అన్నారు. శుక్రవారం పట్టణంలోని గాంధీ నగర్ లో జ్యోతి ప్రజ్వలన చేసి హాస్పిటల్ నూతన భవనం ను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా అత్యంత విజయవంతంగా చేసిన ప్రతి సర్జరీ 100% సక్సెస్ అవుతూ, వైద్యరంగంలో అపార అనుభవంతో నేడు నూతన టెక్నాలజీ మరియు నూతన పరికరాలతో 50 బెడ్స్ సామర్థ్యం గల సొంత నూతన భవనంలోకి మార్చ బడిందని అన్నారు.



## కమర్షియల్ టాక్స్ ఆఫీసులో ఏసీబీ దాడులు

- టాక్స్ డిప్యూటీ కమిషనర్ లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ

**జయభేరి, పరవాడ:**

పరవాడ మండల లంకెలపాలెం కమర్షియల్ టాక్స్ ఆఫీసులో ఏసీబీ తనిఖీలు నిర్వహించింది. హైదరాబాద్ కు చెందిన వ్యక్తి ఫిర్యాదుతో ఏసీబీ దాడులు చేసింది. కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ జయలక్ష్మి 25 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ పట్టుకుంది. ప్లే వుడ్ వ్యాపారి వద్ద లంచము డిమాండ్ చెయ్యడంతో ఏసీబీ కి ఫిర్యాదు చేసినట్టు డి ఎస్ పి నాగేశ్వరావు తెలిపారు.

# కార్యాలయం అతి చిన్న భవనంలతో చాలా ఇబంది

**జయభేరి, ఘట్కేసర్ :**



ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయం MPDO కార్యాలయనికి మార్చడంతో నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మాజీ MLA మలిపేద్ది సుదీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేసిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. గత చాలా కాలంగా గ్రామ పంచాయతీ, పురపాలక కార్యాలయం అతి చిన్న భవనంలో ఉండటంతో ప్రజలకు అదేవిధంగా అధికారులకు చాలా ఇబంది కలిగేదని మాజీ MLA సుదీర్ రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, సహకారంతో గతంలో జిల్లా కలెక్టర్ కి మున్సిపల్ కార్యాలయం మార్చాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశామని 2 రోజుల క్రితం మునిసిపల్ కార్యాలయం MPDO కార్యాలయనికి మార్చడం తో విలీనం అయినా గ్రామ ప్రజలకు అధికారులకు, ఘట్కేసర్ మున్సిపల్ పట్టణ ప్రజల అందరికి అందుబాటులో ఉండటం తో అందరు హర్షం వ్యక్తం చేస్తునానరని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ గారు, మాజీ బ్యాంకు డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి గారు, ఉపాధ్యక్షుడు నాగరాజు, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు గారు, SC సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గారు, నాయకులు రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# క్లిష్టమైన శస్త్ర చికిత్సలకు కేరాఫ్ ఆర్వీఎం..

- కేడావర్ "రొటేటర్ కఫ్ టియర్" పై వైద్య విద్యార్థులకు శిక్షణ

**జయభేరి, ములుగు, మే 30 :**



క్లిష్టమైన శస్త్ర చికిత్సలకు ఆర్వీఎం వైద్య సంస్థ ప్రయోగశాల కానుండగా, పేదలకు నాణ్యమైన వైద్యం ఉచితంగా అందిస్తూ మెప్పు పొందుతున్నట్లు ఆర్వీఎం ఆసుపత్రి, మెడికల్ కళాశాల, చైర్మన్ డాక్టర్ యాకయ్య పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా లక్ష్మక్కపల్లిలోని మెడికల్ కళాశాలలో హైదరాబాద్ ఆర్థోస్కోపీ ఫౌండేషన్ మరియు ఆర్వీఎం మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో "హైదరాబాద్ షోల్డర్ కోర్స్ 2025" వర్క్‌షాప్ నిర్వహించి వైద్య విద్యార్థులకు కేడావర్ పై మరమ్మతు చేయలేని రొటేటర్ కఫ్ టియర్ పై నిష్ణాతులైన వైద్యులచే అవగాహన కల్పించారు. ఇందులో జాతీయ, అంతర్జాతీయ ఆర్థోపెడిక్ నిపుణులు పాల్గొన్నారు. ఆర్థోపెడిక్ విభాగంలో వివిధ శస్త్ర చికిత్సలు నిర్వహించే ఫ్రాన్స్ దేశానికి చెందిన డాక్టర్ జీన్ గ్రింబర్గ్, డాక్టర్ జీన్ కానీ, లిథవేనియాకు చెందిన డాక్టర్ విటోరాస్ జెర్మోలాజేవాస్, దక్షిణ కొరియాకు చెందిన డాక్టర్ ఛాంగ్ హీ బేక్, హైదరాబాద్ కు చెందిన కిమ్స్ సన్ షైన్ వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, రెనోవ సెంచరీ హాస్పిటల్ కు చెందిన డాక్టర్ శ్యామ అనూప్ రెడ్డి, ఆస్ట్రేలియా కు చెందిన డాక్టర్ అశిష్ గుప్త తదితర వైద్య ప్రముఖులు తమ అనుభవాలను వైద్య విద్యార్థులకు వివరించగా, కాగా అదనంగా త్రీడి సిమ్యులేటర్, ఆర్ఎస్ఏ సాబోన్ వర్క్‌షాప్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి తమ ఆసుపత్రికి గౌరవాన్ని తెచ్చి పెట్టిందని చైర్మన్ డాక్టర్ యాకయ్య, సీఈవో శ్రీనివాసరావు వివరించారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మునుకుంట్ల విద్యావతి వెంకటరెడ్డి

- కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బాలు నాయక్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండలంలో అత్యంత అభివృద్ధి చెందిన గ్రామం కొండభీమనపల్లి మాజీ సర్పంచ్, ఎం వి ఆర్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూన్న ఫౌండేషన్ అధ్యక్షులు మునుకుంట్ల విద్యావతి వెంకట్ రెడ్డి, వారి అనుచరులు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులై, బి ఆర్ ఎస్ పార్టీని వీడి,కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్న సందర్భంగా వారిని స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే సహకారంతో కొండ భీమనపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భార్య ముందు భర్తను కొట్టిన ఎస్సై

- అవమానభారంతో భర్త ఆత్మహత్యాయత్నం

**జయభేరి, సూర్యాపేట :**

కేసు ఏదైనా మొదట కొట్టడమే ఆ ఎస్సై స్టైల్. పెన్ పహాడ్ ఎస్ఐ గోపికృష్ణ అత్యుత్సాహం చేపించడం వివాదస్పదమయింది. భార్యా భర్తల కేసులో భార్య ముందే భర్తపై గోపికృష్ణ చేయి చేసుకున్నారు. దాంతో భర్త నాగార్జున తీవ్ర మన స్థాపం తో స్టేషన్ లోనే పురుగుల మందు తాగాడు. నాగార్జున పరిస్థితి విషమంగా మారడంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం బయటకి పొక్కకుండా పోలీసులు ఆస్పత్రిలో చికిత్స చేయిస్తున్నారు. బాధితుడు నాగార్జున స్వస్థలం పెన్ పహాడ్ మండలం, దోస పహాడ్.

# ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

**జయభేరి, పరవాడ:**



సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

శుక్రవారం పరవాడ ఫార్మాసిటీలో సిఐటియు జెండా ఆవిష్కరించి ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ 1970లో ఏర్పడిన సిఐటియు నాటి నుంచి నేటి వరకు కార్మిక హక్కుల రక్షణ కోసం కృషి చేస్తున్నదని నిరంతరం కార్మిక సమస్యలపై పోరాడుతుందని దోపిడీ లేని సమాజం కోసం నిరంతరం కార్మికుల కోసం పనిచేస్తుందని మోడీ ప్రభుత్వం కార్మికులకు రక్షణగా ఉండే కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధంగా పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక చట్టాలు మార్చుతుందని ఈ లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా కార్మికులందరినీ ఐక్యం చేసి జూలై 9వ తేదీన జరిగే దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే రమణ, సత్తిబాబు, జి చిట్టిబాబు, కే అప్పలరాజు, శేషు, తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ మేనేజర్ ప్రమోషన్ పొందిన బొడ్డుపల్లి కు సన్మానం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ నియోజకవర్గం శ్రీరామ్ సిటీ ఫైనాన్స్ సీనియర్ బొడ్డుపల్లి శ్రీనివాస్ కు అసిస్టెంట్ మేనేజర్ గా ప్రమోషన్ పొందిన తరాణంలో జనసేన పార్టీ నాయకులు సేవలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బంజారా సినీ హీరో కొర్ర చందు నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దు ఆధ్వర్యంలో బొడ్డుపల్లి శ్రీనివాస్ కు స్వీట్ తినిపించి శాలువాతో సత్కరించి ఘన సన్మానం నిర్వహించారు. ఉన్నంత పై స్థాయికి వెళ్ళాలని చందు నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో రత్నావత్ వీరాంజనేయులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే పదవి విరమణ సన్మాన మహోత్సవం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ నియోజకవర్గం నేరేడు గొమ్ము మండలం లోని ఏలేశ్వరం గ్రామంలో జన్మించి, చందంపేట మండలం తెల్దేవరపల్లి లోని పాఠశాలలో ఓనమాలు దిద్ది అంచలంచదుగా ఎదిగి రెవెన్యూ శాఖలో అత్యున్నతమైన సేవలు అందించి,మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్గా పదవి విరమణ సన్మానం చేయుచున్న సభావత్ మోతిలాల్ విమల కు ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహన్ శుభాకాంక్షలు తెలిపారు. పదవి విరమణ అనంతరం వీధి శేష జీవితం సంపూర్ణ ఆయురారోగ్యాలతో సాగాలని మనసారా కోరారు.

## ఆసుపత్రి ప్రారంభోత్సవలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని డా. రమావత్ విజయ శంకర్ నాయక్ ల లక్ష్మి విజయ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని యజమానులకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు జాలే నరసింహారెడ్డి పీసీసీ సభ్యులు PACS చైర్మన్. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, మాజీ సర్పంచ్ పాపనాయక్, తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాలను పున ప్రారంభించాలని ఎంఈఓకు వినతి పత్రం

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని 2వ వార్డులో గల ప్రాథమిక పాఠశాలను పున ప్రారంభించాలని ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు పొట్ట ప్రభువు ఎంఈఓ మాత్రు నాయక్ కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. రెండో వార్డ్ లో గల ప్రాథమిక పాఠశాల శిధిలావస్థలో ఉన్నందున అక్కడి ప్రజలు తమ చిన్నారులను ప్రైవేట్ పాఠశాలలకు ఆశ్రయించాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్ రాజ్ ,పొట్ట ఆనంద్ రాజు, లింగం, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రైడింగ్ లో భాగంగా సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఒకసారి వాడిపారేసే సింగిల్ యూస్ ప్లాస్టిక్ మీద పట్టణ పరిధిలో ఉన్న హోల్సేల్ దుకాణదారుల వద్ద ప్లాస్టిక్ రైడింగ్ చేయడం జరిగింది. ఇకపై ఈరోజు నుండి ప్లాస్టిక్ ఉత్పత్తులు, స్టాక్ చేసినా, పంపిణీ చేసినా డిస్ట్రిబ్యూటర్ స్థాయిలో రూ. 2550 వేలు జరిమానాతో పాటు సీజ్ చేసిన ఉత్పత్తులపై కేజీకి 10 రూపాయల చొప్పున పెనాల్టీ వేయడం జరుగుతుంది. ఇక వీధి వ్యాపారులు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులుల వినియోగిస్తే రూ. 2500 నుంచి రూ. 5 వేల వరకు జరిమానా పడనుంది. దుకాణాలు, సంస్థలు, మాల్స్ లాంటి చోట సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులు విక్రయిస్తే రూ. 20 వేల నుంచి రూ. 40 వేల జరిమానా వసూలు చేయడం జరుగుతుంది. అంతేకాదు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తుల రవాణా చేస్తే రూ. 25 వేల నుంచి రూ. 50 వేల జరిమానా పడనుంది. కావున పట్టణ వ్యాపారవేత్తలు , పట్టణ ప్రజలు ఇటువంటి ప్లాస్టిక్ ను నిషేధించగలరని కోరడం జరిగింది. ఇట్టి ప్లాస్టిక్ రైడింగ్ లో భాగంగా సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ , ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ సక్కు నాయక్, వార్డ్ ఆఫీసర్లు,మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీట్‌పిజి 2025 పరీక్షను ఒకే షిఫ్టులో నిర్వహించాలి

- సుప్రీంకోర్టు ఆదేశం



**జయభేరి, న్యూఢిల్లీ మే 30:**

దేశ వ్యాప్తంగా జూన్ 15న జరుగనున్న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ - పోస్ట్ గ్రాడ్యుయేట్ (NEETPG) 2025 పరీక్షను రెండు షిఫ్టులకు బదులుగా ఒకే షిఫ్టులో నిర్వహించాలని సుప్రీంకోర్టు శుక్రవారం ఆదేశించింది. జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు స్పష్టం చేసింది. ఒకే షిఫ్టులో పరీక్షను నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని, పూర్తి పారదర్శకత ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను సుప్రీంకోర్టు ఆదేశించింది.కాగా, నీట్ పీజీ 2025 పరీక్షను రెండు షిఫ్టులలో నిర్వహించే నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ పలు పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సంజయ్ కుమార్, ఎన్‌వీ అంజరియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ పిటిషన్లపై శుక్రవారం విచారణ జరిపింది.మరోవైపు నీట్ పీజీ 2025 పరీక్షను రెండు షిఫ్టులలో నిర్వహించడం 'ఏకపక్షపాతాన్ని' సృష్టిస్తుందని ధర్మాసనం పేర్కొంది. 'ఏ రెండు ప్రశ్నపత్రాలు ఒకే స్థాయిలో కష్టంగా లేదా సులభంగా ఉంటాయని ఎప్పుడూ చెప్పలేం' అని వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో నీట్ పీజీ 2025 పరీక్షను ఒకే షిఫ్టులో నిర్వహించాలని సుప్రీంకోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది

## కొండా లక్ష్మణ్ ని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి

**జయభేరి, హైదరాబాద్:**



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తుది శ్వాస వరకు శ్రమించిన మాజీ మంత్రి కొండ లక్ష్మణ్ బాపూజీ ని తెలంగాణ రాష్ట్ర జాతిపితగా ప్రకటించాలని కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ విజ్ఞప్తి చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫెడరేషన్ అధ్యక్షుడు రాపోలు జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి జగదీష్, జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జసత్యం పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి మొదటి మెట్టు కొండ లక్ష్మణ్ బాపూజీ జలదృశ్యంలో ప్రారంభమైందని అన్నారు. ఐదు పర్యాయాలు శాసన సభ్యునిగా డిప్యూటీ స్పీకర్ గా మంత్రిగా విశేష సేవలు అందించిన లక్ష్మణ్ బాపూజీ యావత్ తెలంగాణ సమాజానికి ఆదర్శప్రాయుడని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం తృణప్రాయంగా వదిలేసిన లక్ష్మణ్ బాపూజీ 90 ఏళ్ల వయసులో దేశ రాజధానిలో రాష్ట్ర సాధనకై నిరసన తెలిపారని చెప్పారు. అలాంటి మహోన్నత వ్యక్తి ని తెలంగాణ జాతిపితగా ప్రకటించడం సముచితమని అన్నారు. బాపూజీ త్యాగాలను గుర్తు చేసుకునేందుకు రాష్ట్ర ఏర్పాటు రోజైన జూన్ 2 న రాష్ట్ర సంఘ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నగరంలోని జలదృశ్యంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ తడక యాదగిరి, రఘురాం నేత, చంద్రమోహన్, వేముల రాము, రాజు, చందర్ నేత, నిమ్మల వీరన్న జగదీష్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పెహల్గామ్ బాధితులతో మోడీ మాట

**జయభేరి, కాన్పూర్,**



నరేంద్ర మోదీ శుక్రవారం కాన్పూర్ పర్యటనలో భాగంగా పహల్గాం ఉగ్రవాద దాడిలో మరణించిన వ్యాపారి శుభం ద్వివేదీకి చెందిన కుటుంబ సభ్యులను కలిశారు. ప్రధానమంత్రి మోదీని కలిసిన తర్వాత శుభం ద్వివేదీ భార్య అయిన ఆశాన్య ద్వివేదీ మాట్లాడుతూ, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం ఇంకా ముగియలేదని ప్రధానమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.ఆశాన్య ద్వివేదీ మాట్లాడుతూ, "ప్రధానమంత్రి మోదీ మాతో మొత్తం దేశం, ప్రభుత్వం అండగా ఉందని అన్నారు. ఆయన చాలా బాధపడ్డారు, పహల్గాం ఉగ్రవాద దాడి రోజు ఏం జరిగిందో నన్ను అడిగారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం ముగియలేదని ఆయన అన్నారు. మళ్ళీ కలుస్తానని ఆయన హామీ ఇచ్చారు" అని తెలిపారు. ప్రధానమంత్రి మోదీని కలిసిన తర్వాత శుభం ద్వివేదీ తండ్రి సంజయ్ ద్వివేదీ మాట్లాడుతూ, "పహల్గాం ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఒక ఆపరేషన్ ప్రారంభించారు, పాకిస్తాన్‌లోని ఉగ్రవాద కేంద్రాలను నాశనం చేసినందుకు మేము కృతజ్ఞతలు తెలియజేశాం.

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటంలో మొత్తం దేశం ప్రధానమంత్రితో ఉంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతుందని ప్రధానమంత్రి మోదీ మాకు చెప్పారు. ప్రధానమంత్రి మోదీ కూడా భావోద్వేగానికి లోనయ్యారు" అని అన్నారు.కాన్పూర్ ఎంపీ రమేష్ అవస్థి ఒక వారం క్రితం ప్రధానమంత్రి కార్యాలయానికి లేఖ రాసి, పహల్గాం ఉగ్రవాద దాడిలో మరణించిన శుభం ద్వివేదీ కుటుంబాన్ని కలవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. ఆయన రిక్వస్ట్ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం కాన్పూర్‌లోని చాకేరి విమానాశ్రయంలో పహల్గామ్ ఉగ్రవాద బాధితుడు శుభం ద్వివేది కుటుంబాన్ని కలిశారని వార్తా సంస్థ పిటిఐ రిపోర్టు చేసింది. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మరణించిన 26 మందిలో ద్వివేది కూడా ఉన్నారు." పీఎంఓ నిర్ణయం గురించి మృతుల కుటుంబ సభ్యులకు ముందే తెలియజేశాం.

ప్రధాని మోదీ తన ప్రత్యేక విమానం దిగిన వెంటనే విమానాశ్రయంలో శుభం భార్య అశాన్య, ద్వివేదీ తల్లిదండ్రులు సంజయ్ ద్వివేది, సీమా ద్వివేదిని కలుస్తారు" అని కాన్పూర్ జిల్లా మేజిస్ట్రేట్ జితేంద్ర ప్రతాప్ సింగ్ ముందుగా వార్తా సంస్థ పిటిఐకి తెలిపారు.ఈ ఏడాది ఫిబ్రవరి 12న వివాహం చేసుకున్న ద్వివేది తన భార్య, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి పహల్గామ్‌ను సందర్శిస్తుండగా, ఉగ్రవాదులు పర్యాటకులపై కాల్పులు జరపడంతో ఆయన మరణించారు. ఏప్రిల్ 24 ఉదయం పూర్తి ప్రభుత్వ గౌరవాలతో ఆయన స్వగ్రామంలో ఆయన అంత్యక్రియలు జరిగాయి. ఉత్తర ప్రదేశ్ క్యాబినెట్ మంత్రులు యోగేంద్ర ఉపాధ్యాయ్, రాకేష్ సచన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**పాకిస్తాన్ కు స్ట్రాంగ్ వార్నింగ్**

కిస్తాన్‌లోని ఉగ్రవాదుల రహస్య స్థావరాలలోకి చొచ్చుకువెళ్లి, వారిని నాశనం చేశామని ప్రధాని మోదీ అన్నారు. మన సైన్యం ఎంత పరాక్రమం ప్రదర్శించిందంటే, పాకిస్తాన్ సైన్యం యుద్ధాన్ని ఆపమని వేడుకోవలసి వచ్చిందన్నారు. ఈ స్వాతంత్ర్య పోరాట భూమి నుండి, భారత సైన్యం ధైర్యసాహసాలకు పదే పదే సెల్యూట్ చేస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో వేడుకున్న శత్రువు ఎలాంటి భ్రమలో ఉండకూడదని పునరుద్ఘాటించారు. ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదు. ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశం మూడు సూత్రాలను నిర్దేశించుకుందని ప్రధాని మోదీ తెలిపారు. ముందుగా ప్రతి ఉగ్రవాద దాడికి భారతదేశం తగిన సమాధానం ఇస్తుంది. దాని సమయం, పద్ధతి, పరిస్థితులను మన త్రివిధ దళాలు నిర్ణయిస్తాయి. రెండవది, భారతదేశం ఇకపై అణు బాంబు బెదిరింపులకు భయపడదు. దాని ఆధారంగా ఎవరూ ఎటువంటి నిర్ణయం తీసుకోరు.

మూడవది, భారతదేశం ఉగ్రవాదానికి అధిపతిని, ఉగ్రవాదాన్ని పోషించే ప్రభుత్వాన్ని ఒకే దృష్టితో చూస్తుంది. పాకిస్తాన్ రాజ్య, రాజ్యేతర శక్తుల ఆటలు ఇక పనిచేయవు. సరళంగా చెప్పాలంటే కాన్పురియాలో, శత్రువు ఎక్కడికైనా భయపడి తరిమివేసతామని ప్రధాని మోదీ అన్నారు.ఆపరేషన్ సిందూర్ సమయంలో, భారతదేశ స్వదేశీ ఆయుధాల బలాన్ని, మేక్ ఇన్ ఇండియా సత్తాను ప్రపంచం చూసిందని ప్రధానమంత్రి మోదీ అన్నారు. మన భారత ఆయుధాలు, బ్రహ్మోస్ క్షిపణి శత్రువుల భూభాగంలోకి ప్రవేశించి విధ్వంసం సృష్టించాయి. లక్ష్యాలను నిర్ణయించిన చోట పేలుళ్లు జరిగాయి. స్వావలంబన భారతదేశం అనే సంకల్పం నుండి మనకు ఈ బలం లభించిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.రక్షణ రంగంలో స్వావలంబనలో పెద్ద పాత్ర పోషిస్తుండటం మొత్తం రాష్ట్రానికే గర్వకారణమని ప్రధానమంత్రి అన్నారు.

కాన్పూర్‌లో ఒక పాత ఆయుధ కర్మాగారం ఉన్నట్లుగానే, అటువంటి 7 ఆయుధ కర్మాగారాలను పెద్ద ఆధునిక కంపెనీలుగా మార్చామన్నారు. నేడు దేశంలోనే అతిపెద్ద రక్షణ కారిడార్ ఉత్తరప్రదేశ్‌లో నిర్మిస్తున్నారు. ఒకప్పుడు అక్కడి నుండి పరిశ్రమలు వలస వస్తున్న సమయంలో, ఇప్పుడు రక్షణ రంగానికి చెందిన పెద్ద కంపెనీలు అక్కడికి వస్తున్నాయని ప్రధాని వెల్లడించారు.పెద్ద మెట్రో నగరాల్లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు, అన్ని వనరులు ఇప్పుడు మన కాన్పూర్‌లో కనిపిస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. సరైన ఉద్దేశాలు, దృఢ సంకల్పం, మంచి ఉద్దేశాలు కలిగిన ప్రభుత్వం ఉంటే దేశం, రాష్ట్ర అభివృద్ధికి ఎంత నిజాయితీగా కృషి చేయవచ్చో కాన్పూర్ మెట్రో ఒక నిదర్శనమన్నారు.ప్రధానమంత్రి మోదీ తన పర్యటన సందర్భంగా కాన్పూర్‌కు పెద్ద బహుమతిని ఇచ్చారు. 47 వేల 600 కోట్ల రూపాయలకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. కాన్పూర్ మెట్రో రైలు ప్రాజెక్టులోని చున్నిగంజ్ నుండి కాన్పూర్ సెంట్రల్ వరకు కొత్త భూగర్భ విభాగాన్ని ప్రారంభించారు. ఈ విభాగంలో 5 కొత్త భూగర్భ స్టేషన్లు (చున్నిగంజ్, బడా చౌరహా, నవీన్ మార్కెట్, నయగంజ్, కాన్పూర్ సెంట్రల్) ఉన్నాయి.కాన్పూర్ మెట్రో విస్తరణతో, లాల్ ఇమ్లి, జెడ్ స్క్వేర్ మాల్, గ్రీన్ పార్క్ స్టేడియం, పరేడ్ గ్రౌండ్, బుక్ మార్కెట్, సోమ్‌దత్ ప్లాజా వంటి ముఖ్యమైన ప్రదేశాలు నేరుగా మెట్రోకు అనుసంధానించడం జరుగుతుంది. ప్రస్తుతం, ఐఐటీ కాన్పూర్ నుండి మోతీజీల్ వరకు 9 స్టేషన్లు పనిచేస్తున్నాయి. ఇక అలాగే, ఘటంపూర్‌లో 660 మెగావాట్ల విద్యుత్ యూనిట్‌ను, పాంకిలో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టును కూడా ప్రధాని ప్రారంభించారు.

# కుటుంబ కథా చిత్రమ్




**జయభేరి, హైదరాబాద్, మే 30:**

నిజమే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రావాల్సిన కష్టం కాదు ఇది. ఒకవైపు కుమారుడు. మరొకరు కుమార్తె. ఇద్దరూ రక్తం పంచుకు పుట్టిన వారే. పేగు తెంచుకున్న వారే పీకలు కోసేందుకు సిద్ధమవ్వడం అదీ తన కళ్ల ముందే జరుగుతుండటం ఏ తండ్రికీ రాకూడని కష్టం. ఆస్తిపాస్తులంటే...అటో ఇటో పంచి ఇవ్వవచ్చు. కానీ పార్టీని పంచి పెట్టడమంటే ఆచరణలో సాధ్యం కాదు. ఇందులో తూనికలు.. కొలతలు... బరువులకు తావుండదు. ఒకే లెక్క. ప్రాంతీయ పార్టీలో ఒకరి నాయకత్వమే ఉంటుంది. అందులో ఎలాంటి సందేహం లేదు. నెంబర్ వన్, నెంబర్ 2 అనేది ఉంటే అది పార్టీ పతనానికి దారి తీస్తుంది. అందుకే నెంబర్ 2 ప్రాంతీయ పార్టీల్లో ఉండనే ఉండవు. అందుకే ఇప్పుడు కేసీఆర్ కు పెద్ద కష్టమే వచ్చి పడింది. ఏ తండ్రికీ రాని రాజకీయ నష్టం సొంత కుటుంబ సభ్యుల నుంచి వచ్చింది. బయట వ్యక్తులనయితే కేసీఆర్ అస్సలు లెక్క చేయరు. వెనువెంటనే పార్టీ నుంచి బయటకు పంపేవారు. కానీ ఇప్పుడు తన కుమార్తె కల్వకుంట్ల కవితను బయటకు పంపలేని పరిస్థితి. అలాగని కేటీఆర్ కు కాదని కవితకు ప్రాధాన్యత ఇవ్వలేని స్థితి. గత కొంతకాలంగా కేటీఆర్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పార్టీలో యాక్టివ్ గా ఉన్నారు. క్యాడర్ నుంచి నేతలు కేటీఆర్ కు దగ్గరయ్యారు. తన రాజకీయ వారసత్వం కేటీఆర్ కు ఇవ్వాలని భావించి అధికారంలో ఉన్నప్పుడే కేసీఆర్ కేటీఆర్ ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేశారు. అప్పుడే అందరికీ వారసత్వం విషయంలో కేసీఆర్ క్లారిటీ ఇచ్చారు. బహుశ కవితకు కూడా అప్పుడే అర్థమయి ఉండాలి. కానీ ఇన్నేళ్లు ఆగి ఇప్పుడు రివర్స్ అయ్యారంటే కేవలం రాజకీయమొక్కటే కాదనే వారు కూడా ఉన్నారు.అడ్డంగా దొరికారు ముందే తెలిసినా కేసీఆర్. బీజేపీతో బీఆర్ఎస్ ను విలీనం చేయాలన్న ప్రతిపాదనను తాను వ్యతిరేకించినందునే తనపై పెయిడ్ ఆర్టిస్టుల చేత కొందరు అసభ్యకరమైన పోస్టులు పెడుతున్నారంటూ కవిత ఫైర్ అయ్యారు. ఇంతకీ కవిత ఏం ఆశిస్తున్నారు.



కేసీఆర్ బీఆర్ఎస్ అధినేత. ఆయనతో నేరుగా కలసి చెప్పుకునే అవకాశం ఉంది. ఒకవేళ చెప్పినా కేసీఆర్ కవిత ప్రతిపాదనలకు అంగీకరించకపోయి ఉండాలి. అందుకే కవిత బహిరంగంగానే తన సోదరుడు కేటీఆర్ పై నేరుగా బాణాలు గురిపెట్టారని అనుకోవాలి. కేసీఆర్ కు కూడా ఇది ముందే తెలిసి ఉంటుంది. కవిత తాను స్పష్టంగా లేఖల ద్వారా తెలియజేసినప్పుడే కేసీఆర్ కు అర్థమయి దానిని మొదట్లోనే తుంచి వేసే ప్రయత్నం చేయాల్సింది. కానీ కల్వకుంట్ల కవిత నుంచి ఇలాంటి రియాక్షన్ రాదని గులాబీ బాస్ ఊహించి ఉండవచ్చు. . అయితే బీఆర్ఎస్ లో అన్నా చెల్లెళ్ల వివాదం కారు పార్టీ క్యాడర్ లో అయోమయం నెలకొంటుంది. సహజంగా కేటీఆర్ వైపు కేసీఆర్ మొగ్గు చూపే అవకాశాలున్నాయి. కేటీఆర్ ను కాదని కవిత వైపు కేసీఆర్ చూడకపోవచ్చని కూడా అంటున్నారు. మేనల్లుడు హరీశ్ రావు నుంచి ఈ ప్రమాదం ఎప్పుడైనా వస్తుందని భావించిన కేసీఆర్ కు కుమార్తె నుంచి రావడం మింగుడుపడని విషయమే. ఇద్దరినీ కలసి కూర్చోబెట్టి కేసీఆర్ రాజీ ప్రయత్నం చేసినా అది అతుక్కోలేనంత దూరం వెళ్లిపోయినట్లే కనిపిస్తుంది. అందుకే ఇప్పుడు కేసీఆర్ కు వచ్చిన కష్టం మామూలుది కాదు. వదిలేసేది కాదు. కవితను ఇలానే వదిలేస్తే ఆమె చేసే వ్యాఖ్యలు పార్టీని మరింత డ్యామేజ్ చేస్తాయి. అందుకే కేసీఆర్ ఏం చేయనున్నారన్నది ఇప్పుడు గులాబీ పార్టీలో జరుగుతున్న చర్చ. మరి ఏం జరుగుతుందన్నది చూడాలంటే కొంత సమయం వెయిట్ చేయక తప్పదు.




## ఐపిఎల్‌తో స్టార్‌డమ్.. వైభవ్ సూర్యవంశీని కలిసిన ప్రధాని

**జయభేరి, పాట్నా, మే 30 :**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ కోసం జరిగిన మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ తనని కొనుగోలు చేయడంతో ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాడు 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ తొలుత కొన్ని మ్యాచుల్లో ఆడే అవకాశం రాకపోయినా.. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 35 బంతుల్లోనే సెంచరీ సాధించి స్టార్‌డమ్‌ను తెచ్చుకున్నాడు. దేశం మొత్తం ఈ యువ కెరటాన్ని ప్రశంసలతో ముంచెత్తింది. తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ వైభవ్‌ని కలిశారు. ప్రస్తుతం బిహార్ పర్యటనలో ఉన్న ప్రధాని శుక్రవారం పాట్నా ఎయిర్‌పోర్ట్‌లో వైభవ్ అతని తల్లిదండ్రులను కలిశారు. ఈ విషయాన్ని ప్రధాని తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. వైభవ్‌తో కాసేపు క్రికెట్‌కి సంబంధించిన విషయాలు మాట్లాడారు. అతను సాధించిన ఘనతలకు అభినందించారు. వైభవ్ సూర్యవంశీ భవిష్యత్ ప్రయత్నాలన్ని విజయవంతం కావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు ప్రధాని పేర్కొన్నారు. అతను మరిన్ని ఉన్న శిఖరాలు అధిరోహించాలని, దేశానికి పేరు ప్రఖాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. వైభవ్‌కి తన ఆశీస్సులు ఎప్పుడు ఉంటాయని అన్నారు. ప్రస్తుతం వైభవ్ ప్రధానిని కలిసి ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

## తండ్రిపై కొడుకు దాడి

**జయభేరి, జగిత్యాల:**

ఆన్లైన్ బెట్టింగ్ కోసం డబ్బులు ఇవ్వలేదని కొడుకు తండ్రిపై కత్తితో దాడి చేసాడు. దాడి సమయంలో జరిగిన తోపులాటలో తండ్రి కొడుకులు ఇద్దరికి కత్తిపోట్లు తగిలాయి. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం పాత కోర్టు భవనం సమీపంలో రాచకొండ దేవభూమయ్య (62) అనే వ్యక్తి తన కుమారుడు నవీన్ (33) ని వాసముంటున్నారు. కొంతకాలంగా నవీన్ మద్యం, ఆన్లైన్ బ్యాటింగ్కు బానిసగా మారి డబ్బులు పోగొట్టుకుంటున్నాడని తండ్రి తెలిపాడు. ఇదే సమయంలో గురువారం మళ్ళీ డబ్బులు కావాలని తండ్రితో గొడవకు దిగగా, డబ్బులు లేవని చెప్పిన తండ్రిపై కత్తితో దాడికి ప్రయత్నించాడు.గొడవలో తండ్రి కొడుకులు ఇద్దరికి గాయాలయ్యాయని, తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు వెల్లడించారు.



# నయనతార పిల్లలు ఇంత పెద్దగా అయ్యారేంటి..

లేడి సూపర్ స్టార్ నయనతార గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడికి దేశ వ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ ఉంది. దర్శకుడు విఘ్నేష్ శివన్‌ను వివాహం చేసుకున్న నయనతార ఇద్దరు కవల పిల్లలకు జన్మనిచ్చింది. ఇద్దరు బాబులకు ఉయిర్ రుద్రోనిల్ ఎన్. శివన్, ఉలాగ్ ధైవాగ్ ఎన్. శివన్ అని ఆ పిల్లలకు పేర్లు పెట్టింది నయనతార. నయనతార సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా కూడా అప్పుడప్పుడు సోషల్ మీడియాలో పిల్లలకి సంబంధించిన పిక్స్ షేర్ చేస్తూ ఉంటుంది. ఇద్దరు పిల్లలు కూడా చాలా ముద్దుగా ఉంటారు, ఇద్దరు బుడి బుడి అడుగులు వేస్తూ నడుస్తున్న ఫోటోలు, వీడియోలను నయనతార గతంలో షేర్ చేసిన విషయం తెల్సిందే.

తాజా గా నయనతార... భర్త విఘ్నేష్ శివన్‌తో ఉన్న రొమాంటిక్ ఫోటోలను మాత్రమే కాకుండా ఇద్దరు కొడుకులతో ఉన్న ఫోటోలను కూడా షేర్ చేసింది. ప్రస్తుతం సమ్మర్ హాలీడే ట్రిప్‌ను ఎంజాయ్ చేస్తున్న నయనతార ఫ్యామిలీ సరదాగా తీసుకున్న ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి. నయన్, విఘ్నేష్ శివన్ దంపతుల కొడుకులు చూస్తుండగానే పెరిగి పెద్దవుతున్నారు అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. నయనతార ఇటీవలే పెళ్లి చేసుకున్నట్లు అనిపిస్తుంది. ఇంతలోనే పిల్లలు ఇంత పెద్ద వారు కావడం చూస్తూ ఉంటే కాలం ఎంత స్పీడ్‌గా పరిగెడుతుంది కదా అన్నట్లు అనిపిస్తుందని నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. సౌత్‌లో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలగిన నయనతార తమిళ నాట దక్కించుకున్న క్రేజ్ వేరు. అక్కడి స్టార్ హీరోలతో సమానంగా పాపులారిటీని సంపాదించుకుంది. లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లో నటిస్తూ స్పెషల్ క్రేజ్ తెచ్చుకుంది. అయితే పెళ్లి తరువాత నయనతార హవా కాస్తా తగ్గిందనే చెప్పాలి. నయనతార దర్శకుడు విఘ్నేష్ శివన్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో రూపొందుతున్న సినిమా షూటింగ్‌కి సైన్ చేసింది. ఆ మధ్య ఒక షెడ్యూల్ కూడా షూటింగ్ జరిగింది. చిరంజీవితో కొన్ని సన్నివేశాల చిత్రీకరణ పూర్తి చేసింది. భారీ పారితోషికం అందుకుని నయన్ ఈ సినిమాలో నటిస్తుందని తెలుస్తోంది. మరో వైపు కోలీవుడ్‌లో రెండు మూడు లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేస్తుంది. త్వరలోనే అవి కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# ‘ఆయన కొడుకొచ్చాడని చెప్పు’..

## ‘భైరవం’ విడుదల రోజున మంచు మనోజ్ ఎమోషనల్ పోస్ట్



బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం భైరవం. మంచు మనోజ్, నారా రోహిత్ కీలక పాత్రల్లో కనిపించారు. తమిళంలో సూపర్ హిట్టైన ‘గరుడన్’ చిత్రానికి ఇది రీమేక్‌గా వచ్చింది. ‘నాంది’, ‘ఉగ్రం’ వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన విజయ్ కనకమేడల ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధా మోహన్ ఈ సినిమాను నిర్మించారు. ఈ సినిమా సమ్మర్ కానుకగా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమా నేడు విడుదల కాగా.. ఈ సందర్భంగా మంచు మనోజ్ ఆసక్తికర పోస్ట్‌ను పెట్టాడు. ఈ సినిమాకు మొదటి షో నుంచే పాజిటివ్ టాక్ రావడంతో ఆనందంలో ఉన్న మంచు మనోజ్ ఒక ఎమోషనల్ పోస్ట్‌ను పంచుకున్నాడు. తన తండ్రి మోహన్ బాబు పెద్ద రాయుడు ఫొటోను తీసుకుని పక్కన భైరవంలోని తన గజపతి పాత్ర ఫొటోను ఎడిట్ చేసి పెట్టాడు. దీనికి ‘ఆయన కొడుకు వచ్చాడని చెప్పు’ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది. మరోవైపు భైరవం సినిమా చూసిన ప్రేక్షకులు మంచు మనోజ్ కమ్ బ్యాక్ ఇచ్చాడంటూ కామెంట్స్ చేస్తున్నారు. దాదాపు ఏడేళ్ల తర్వాత మనోజ్ మంచి హిట్టు కొట్టాడంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.



# కేకపెట్టించిన కావ్య పాప..

తెలుగులో చాలా మంది చైల్డ్ ఆర్టిస్ట్ లు తమ నటనతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. పదుల సంఖ్యలో చైల్డ్ ఆర్టిస్ట్‌లుగా చేసి ఇప్పుడు హీరో, హీరోయిన్స్ గా మారిన వారు చాలా మంది ఉన్నారు. వారిలో ఈ ముద్దుగుమ్మ ఒకరు ఆమె కావ్య కళ్యాణ్ రామ్. ఈ చిన్నది చైల్డ్ ఆర్టిస్ట్ గా ఎన్నో సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. గంగోత్రి సినిమాతో చైల్డ్ ఆర్టిస్ట్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ అమ్మడు. ఇక ఇప్పుడు హీరోయిన్ గా మారి సినిమాలు చేస్తుంది. తన అందంతో ప్రేక్షకులను కవ్విస్తుంది ఈ చిన్నది. మసూద సినిమాతో హీరోయిన్ గా మారింది కావ్య కళ్యాణ్ రామ్. తొలి సినిమాతోనే హీరోయిన్‌గా ఆకట్టుకుంది. తన నటనతో మెప్పించింది ఈ చిన్నది. ఆతర్వాత వేణు దర్శకత్వంలో బలగం సినిమాలో నటించింది. ఈ సినిమాతో మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. బలగం సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ ఆతర్వాత ఆమె హీరోయిన్‌గా చేసిన ఉస్తాద్ సినిమా డిజాస్టర్ అయ్యింది. శ్రీ సింహ హీరోగా నటించిన ఈ సినిమా తర్వాత కావ్య సినిమాలకు గ్యాప్ తీసుకుంది. సోషల్ మీడియాతోనే ఎక్కువ సమయం గడుపుతుంది. 2023లో వచ్చిన ఉస్తాద్ సినిమా తర్వాత కావ్య కొత్త సినిమాను అనౌన్స్ చేయలేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం తన అందాలతో అభిమానులను కవ్విస్తుంది కావ్య.



# లిక్కర్ షాప్ ఓపెన్ చేస్తా..

2011లో సినీరంగంలోకి అడుగుపెట్టింది హీరోయిన్ నందిని రాయ్. కెరీర్ ఆరంభంలో ఎన్నో గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్న నందిని రాయ్ తెలుగుతోపాటు హిందీలోనూ పలు చిత్రాల్లో నటించింది. కానీ ఈ అమ్మడి అదృష్టం కలిసిరాలేదు. ఇప్పటివరకు ఈ బ్యూటీకి సరైన స్టార్ డమ్ రాలేదు. స్టార్ హీరోల సినిమాల్లో ఈ బ్యూటీకి అసలు అవకాశాలే రాలేదు. సినిమాలపరంగా కాకుండా సోషల్ మీడియా ద్వారానే ఎక్కువగా పాపులారిటీని సొంతం చేసుకుంది ఈ బ్యూటీ. అలాగే తెలుగు బిగ్ బాస్ లోనూ పాల్గొంది. సినిమాల్లో సరైన హిట్ రాకపోవడంతో ఇప్పుడు ఓటీటీలపై ఫోకస్ చేసింది. పలు వెబ్ సిరీస్ చేస్తూ బిజీగా ఉంది. అయినా ఈ బ్యూటీకి ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో మాత్రం స్టార్ డమ్ రాలేదు. ఇక సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ చేసే సందడి గురించి చెప్పక్కర్లేదు. నెట్టింట అందాల ఆరబోతతో ఫోటోస్ షేర్ చేస్తూ పాపులారిటీని మరింత పెంచుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోస్ వైరలవుతున్నాయి. దాదాపు 15 ఏళ్లకు పైగా సినీరంగంలో కొనసాగుతుంది నందిని రాయ్. తాజాగా నందిని ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది ఈ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. నాకు లిక్కర్ దుకాణం పెట్టాలని ఉంది అని తెలిపింది. నాకు చాలా ఇష్టం.. ఏపీలో నేను టెండర్లు కూడా వేశా.. కానీ రాలేదు. మళ్లీ టెండర్లు వస్తే వేస్తా.. అని తెలిపింది. అలాగే నేను చాలా చేశా.. యానిమల్స్ కోసం కూడా నేను చాలా చేశా అని చెప్పుకొచ్చింది నందిని రాయ్. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి.

# ‘షష్టిపూర్తి’ సినిమా రివ్యూ



నటకిరీటి డా.రాజేంద్రప్రసాద్, సీనియర్ నటి అర్చన, యువ కథానాయకుడు రూపేష్, ఆకాంక్ష సింగ్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం ‘షష్టి పూర్తి. కుటుంబ కథా నేపథ్యంలో వచ్చిన ఈ సినిమాకు యువ దర్శకుడు పవన్ ప్రభ దర్శకత్వం వహించగా.. మా ఆయి ప్రొడక్షన్స్ పతాకంపై రూపేష్ నిర్మించారు. ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. అయితే ఈ సినిమా ఎలా.. ఉంది. ప్రేక్షకులను ఆకట్టుకుందా లేదా అనేది రివ్యూలో చూద్దాం.

కథ విషయానికి వస్తే.. ఈ చిత్రం శ్రీరామ్ (రూపేష్) అనే యువ న్యాయవాది చుట్టు తిరుగుతుంది. చిన్నతనం నుంచే నీతి, న్యాయం అంటూ పెరిగిన శ్రీరామ్ న్యాయవాదిగా వాటిని కాపాడడానికి అంకితభావంతో పోరాడుతాడు. వృత్తిపరంగా అతను న్యాయాన్ని రక్షించడానికి ప్రయత్నిస్తుండగా మరోవైపు అతని వ్యక్తిగత జీవితంలో జానకి (ఆకాంక్ష సింగ్) అనే అమ్మాయి ప్రవేశిస్తుంది. అయితే ఈ విషయం ఇంట్లో చెబుదామంటే శ్రీరామ్ తల్లిదండ్రులు రాజేంద్ర ప్రసాద్, అర్చనలు చాలా రోజుల నుంచి మట్లాడుకోకుండా ఉంటారు. అయితే వీరిని కలుపుదామని జానకి, శ్రీరామ్ కలిసి షష్టిపూర్తి ప్లాన్ చేద్దామనుకుంటారు. ఈ క్రమంలోనే జరిగిన సంఘటనలు ఏమిటి.. అసలు రాజేంద్ర ప్రసాద్, అర్చనలు ఎందుకు మాట్లాడుకోరు.. అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. ‘షష్టిపూర్తి’ చిత్రానికి ప్రధాన ఆకర్షణ శ్రీరామ్ తన తల్లిదండ్రుల మధ్య ఉన్న దూరాన్ని తొలగించి, వారిని తిరిగి ఏకం చేయడమే. ఈ ప్రయాణంలో ఎదురైన భావోద్వేగ సంఘటనలను దర్శకుడు పవన్ ప్రభ ఎంతో ఎమోషనల్‌గా ప్రేక్షకుల మనసుకు హత్తుకునేలా తెరకెక్కించాడు. ఈ చిత్రం కేవలం ఒక ప్రేమకథకు మాత్రమే పరిమితం కాదు, ఇది రెండు విభిన్న తరాలకు చెందిన ప్రేమను, బంధాలను అద్భుతంగా చిత్రీకరించింది. ఒకవైపు శ్రీరామ్, జానకి మధ్య ప్రేమను చూపిస్తూనే, మరోవైపు అతని తల్లిదండ్రుల మధ్య ఉన్న సంక్లిష్టమైన, దీర్ఘకాల సంబంధాన్ని లోతుగా ఆవిష్కరించింది. ఈ చిత్రం కుటుంబ విలువలు, తల్లిదండ్రుల పట్ల గౌరవం, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని గొప్పగా చూపిస్తుంది. దర్శకుడు పవన్ ప్రభ ఉమ్మడి కుటుంబ నేపథ్యం నుండి స్ఫూర్తి పొంది, తల్లిదండ్రులను విడిచిపెట్టే ప్రస్తుత సమాజంలో ఒక సమస్యను సున్నితంగా హైలైట్ చేశారు.

అపార్థం చేసుకోబడిన భర్త పాత్రలో రాజేంద్ర ప్రసాద్ తన నటనతో హృదయాలను గెలుచుకున్నాడు. అతని భావోద్వేగ నటన చిత్రానికి బలమైన ఆధారంగా చెప్పవచ్చు. ఇక మూడు దశాబ్దాల తర్వాత తెలుగు సినిమాకు తిరిగి వచ్చిన అర్చన, భావోద్వేగమైన, సంక్లిష్టమైన పాత్రలో అద్భుతంగా నటించారు. రూపేష్ తన నటనతో సినిమాకు ప్రాణం పోశాడని చెప్పవచ్చు. ముఖ్యంగా తల్లిదండ్రులు గొడవ పడినప్పుడు ఒక కొడుకి పాత్రలో ఎలా ఉంటారో జీవించి చూపించాడు. ఆకాంక్ష సింగ్ కూడా తన సహజమైన నటనతో పాత్రకు జీవం పోసింది.

**సాంకేతిక అంశాలు:** తోట తరణి కళా దర్శకత్వం ఈ చిత్రానికి హైలైట్ అని చెప్పవచ్చే. ముఖ్యంగా గోదావరి ప్రాంతంలో చిత్రీకరించిన దృశ్యాలు అద్భుతంగా ఉన్నాయి. రామ్ సినిమాటోగ్రఫీ, కార్తిక శ్రీనివాస్ ఎడిటింగ్ చిత్రానికి మంచి నాణ్యతను అందించాయి. ఇళయరాజా సంగీతం చిత్రానికి ప్రాణం పోసింది. పవన్ ప్రభ దర్శకత్వం సరళంగా ఉంటూనే భావోద్వేగాలను గొప్పగా చూపించింది. కుటుంబ విలువలు, తల్లిదండ్రుల పట్ల బాధ్యత, సంప్రదాయాలను గౌరవించే కథనం ప్రేక్షకులను కట్టిపడేస్తుంది.

**బలహీనతలు :** కొన్ని సన్నివేశాలు కొంచెం సాగదీసినట్లు అనిపించవచ్చు కానీ అవి సినిమాను అంతగా ప్రభావం చూపవు.

**రేటింగ్ 3/5**

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com